యాదగిరిగుట్ట : మాసాయిపేటలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆగం కావద్దు.. ఆలోచించి ఓటెయ్యండి

- బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- మాసాయిపేటలో ఎన్నికల ప్రచారం

యాదగిరిగుట్ట, నవంబర్ 20 : కాంగ్రెస్ మోసపూరిత మ్యానిఫెస్టోను నమ్మి ప్రజలు ఆగం కావద్దని, ఆలోచించి అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు ఓటేయ్యాలని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పటిలానే ఓట్లు దండుకునేందుకు గ్రామాలకు వస్తున్నారని, 55 ఏళ్లు పాలించిన చేయని అభివృద్ధి, ఇప్పుడు చేస్తామంటే ఎవ్వరు నమ్మొద్దని తెలిపారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేస్తారో, 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటేస్తారో ఆలోచించుకోవాలన్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకుని సాగు నీళ్లు పారించుకోవాలని చెబుతున్న వారి మాటలను నమ్మితే రైతులు ఆగమవుతారన్నారు. ఇలాంటి కాంగ్రెస్ ఓటేస్తే రాష్ట్రం అదోగతి పాలవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములు రెగ్యులరైజ్ చేస్తామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం మహిళలకు అండగా ఉంటుందని, అర్హులైన మహిళలకు నెలకు రూ.3వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే మీ బిడ్డ కావాలా.. పరాయివాళ్లు కావాలా ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. అధికారంలోకి వస్తే యాదగిరిగుట్టలో 100 ఎంబీబీఎస్ సీట్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తుర్కపల్లిలో గ్రీన్ ఇండస్ట్రీయల్ పార్క్, దాతారుపల్లిలో టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి కేటీఆర్ హామీనిచ్చారని గుర్తు చేశారు. ఎప్పటికైనా ప్రజలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్‌గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ తోటకూరి అనూరాధ, మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, సర్పంచ్ వంటేరు సువర్ణాఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, జిల్లా నాయకుడు వంటేరు సురేశ్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుణగంటి బాబురావు, ఉప సర్పంచ్ వాకిటి అమృత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొట్టిపర్తి బాలరాజు, నాయకులు సొప్పరి మధు, మహ్మద్ అన్వర్, మాజీ డైరెక్టర్ గిరెడ్డి నర్సింహారెడ్డి, కోల రాములు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో కార్తీక సందడి

రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, నవంబర్ 20 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో అనుబంధ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి శివుడికి దీపారాధన చేపట్టారు. కొండ కింద వ్రత మండపంలో సత్యనారాయణ స్వామి వ్రతపూజల్లో 261 మంది దంపతులు పాల్గొన్నారు. సుమారు గంటన్నర పాటు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని జరిపారు. సాయంత్రం రామలింగేశ్వరుడిని శివాలయ మాఢవీధుల్లో ఊరేగించారు. వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహహోమం నిర్వహించిన అర్చకులు ఆళ్వారులకు కొలుస్తూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి గజవాహన సేవ నిర్వహించారు. అనంతరం వెలుపలి ప్రాకార మండపంలో తూర్పుకు అభిష్టంగా స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. స్వామి, అమ్మవార్లను తెల్లవారుజామున సుప్రభాత సేవతో మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన నిర్వహించి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వామివారికి నిజాభిషేకం, స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. పాతగుట్టలో ఆర్జిత పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటంకంగా సాగాయి. సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామి వారి ఖజానాకు రూ. 25,97,634 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి తెలిపారు. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాదగిరిగుట్ట పట్టణ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట ఆలయానికి రెండు బ్యాటరీ వాహనాలను విరాళంగా అందజేశారు.

యాదగిరిగుట్టలో స్వామి, అమ్మవార్ల తిరుకల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్టలో వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 20 : ఈనెల 23, 24, 25న పోలింగ్ సిబ్బందికి రెండో విడుత శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లకు భువనగిరి నియోజకవర్గం సంబంధించి వెన్నెల కాలేజీలో, ఆలేరు నియోజకవర్గం సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూల్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మధ్యాహం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భువనగిరి నియోజకవర్గం సంబంధించి 1,239 మందికి, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 1,512 మంది అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

సామూహిక కార్తీక దీపోత్సవం

యాదగిరిగుట్ట : కార్తీకమాసం సందర్భంగా అనుబంధ రామలింగేశ్వర ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. శివాలయం ప్రధానాలయ ముఖ మండపంలో దీపాలను వెలిగించారు.

తుర్కపల్లి : రోడ్‌షోకు బైక్‌లపై ర్యాలీగా తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

యాదగిరిగుట్టలో సోమవారం జరిగిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. బైక్‌లపై ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : రాఘవాపురంలో బైక్ ర్యాలీతో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బొమ్మలరామారం : మర్యాల నుంచి బైక్‌పై తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

రాజాపేట నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638